నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
సోమవారం | నవంబర్ 11, 2024 | www.navatelangana.com

చేపల వల కాళ్లకు చుట్టుకుని వ్యక్తి మృతి

నవతెలంగాణ- జడ్చర్ల

చేపల వల కాళ్లకు చుట్టుకుని వ్యక్తి మృతి చేందిన ఘటన జడ్చర్ల మండలం కిష్టారం గ్రామానికి చెందిన మామిళ్ల చెన్నయ్య పోలేపల్లి గ్రామ శివారులోని కొత్త కుంట లో ఆదివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జడ్చర్ల మండలం కిష్టారం గ్రామానికి చెందిన మామిళ్ల చెన్నయ్య .పోలేపల్లి గ్రామ శివారులోని కొత్త కుంట లో చేపలు పట్టడానికి వేసిన వలను తీయడానికి వెళ్లాడు. ఈ క్రమంలో తన కాళ్ళకు చేపల వల చుట్టు కోవడంతో బయటకు రాలేకపోయాడు.దీంతో నీటిలో మునిగి చనిపోయాడు. దీంతో గ్రామంలో విషాదం నెలకొన్నది. చెన్నయ్య కు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కిస్టారం గోపాల్ రెడ్డి భాదిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున సహాయం అందించాలని కోరారు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

సర్వేకు ప్రజలందరూ సమాచారం ఇవ్వాలి :తహసీల్దార్

నవతెలంగాణ- మిడ్జిల్



సర్వేకు ప్రజలందరూ సమాచారం ఇవ్వాలని తహసీల్దార్ రాజు అన్నారు. సర్వే కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలలో ఇంటింటికి నిర్వహిస్తున్న సర్వేలను తహసీల్దార్ రాజు, ఎంపీడీవో గీతాంజలి మండల అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలల్లో ఇంటింటికి అధికా రులు సర్వే కోసం వస్తున్న అధికారులు అందరికీ కుటుంబ సభ్యులు వివ రాలు అధికారులకు సమాచారాన్ని ఇవ్వాలన్నారు. ఈ సమా చారాన్ని గోప్యంగా ప్రభుత్వం ఉంచుతుందన్నారు. సర్వే కార్యక మంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలలో ఇంటింటికి నిర్వహిస్తున్న సర్వేలు మండల అధికారులు పరిశీ లించారు. ప్రభుత్వ నిర్వహిస్తున్న కులగన్న సర్వేకు ప్రజలందరూ కూడా అధికారులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, పంచాయతీరాజ్ ఏఈ ఆశ్రీత్, నర్సింలు ,మోహన్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

పేదల తిరుపతి కురుమూర్తి

- "రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు పూర్తి కాలేదు
- 110 కోట్ల ఘాట్ రోడ్డు నిర్మాణానికి , కారిడార్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ - ఆత్మకూరు

పేదల తిరుపతిగా పేరుగాంచిన ఈ పుణ్యక్షేత్రానికి ఎంతో విశిష్టతగలదని, గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు పూర్తి కాలేదని,గ్రామ గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం, పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హజరైయ్యారు. ముందుగా 110 కోట్ల ఘాట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన శ్రీ కురుమూర్తి స్థాన దేవస్థానం నందు ఆదివారం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 110 కోట్లతో నిర్మించ తలపెట్టిన కారిడార్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాటాడుతూ..గత వారం క్రితం స్థానిక ఎమ్మెల్యేలకు ఇచ్చిన మాట ప్రకారం నేటి 110 కోట్లతో నిర్మించిన తలపెట్టిన రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశా మన్నారు.పేదల తిరుపతిగా పేరుగాంచిన ఈ పుణ్యక్షేత్రానికి ఎంతో విశిష్టత గలదని దాదాపు 900 సంవత్సరాల క్రితం ఇలవేల్పుగా పూజింపబడుతున్న,ఈ ప్రదేశం చాలా గొప్పదని పేర్కొన్నారు.ఇక్కడ ఇంకా వసతుల కొరత ఉన్నట్లు ఎమ్మెల్యేలు తెలిపారన్నారు. వాటి అభివద్ధి అంచనా వేసి నిధులు మంజూరుకు నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.వలసలకు మారుపేరుగా ఉన్న పాలమూరు జిల్లాలో కిలోమీటర్ల కొద్ది కష్టమ్మ ప్రవహిస్తున్న గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వలన, ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం వలన ఇప్పటికీ వలస వెళ్లడం దురదృష్టకరమన్నారు. ఆనాడు 2009లో కే చంద్రశేఖర రావు పార్లమెంటు సభ్యులుగా ఈ జిల్లా నుంచి ఎన్నిక కాబడ్డారని గుర్తుచేశారు. వారి పాలనలో తెలంగాణకు పరిశ్రమలు రాలేదని ఆయన పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలుగా పండిత జవహార్ లాల్ నెహ్రూ పేర్కొన్నారని తెలిపారు.ప్రతి గ్రామాలల్లో, తండాలలో ఏ చిన్న గ్రామంలో బీటీ రోడ్డు లేదని వినదల్చుకోలేదని కావున ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేసే బాధ్యత తీసుకుంటా మన్నారు. ప్రతినెల విద్య ,వైద్యం, ఉపాధి పై జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజ నరసింహతో నెలవారి సమీక్ష చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ, ఎమ్మెల్యేలు జి మధుసూదన్ రెడ్డి, డా. వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, సీతా దయాకర్, మైనార్టీ కార్పొరేషన్ అధిపతి ఒబేదుల కోత్వాల్, మహబూబ్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర, జిల్లా ఎస్పీ జానకి, సంస్థానాదేశులు అధ్యక్షులు శ్రీరాం భూపాల్, ఆలయ చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, భక్తులు ,ప్రజలు పాల్గొన్నారు.






సహకార వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న బీజేపీ

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ,సాగర్
- వీపనగండ్ల మండల కేంద్రంలో నరసింహనగర్ ప్రాంగణంలో సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా 3వ మహాసభలు



నవతెలంగాణ- వీపనగండ్ల

సహకార సంఘాల ద్వారా చిన్న సన్నకారు రైతులకు రుణాలు ఇచ్చేందుకు ఉన్న సహకారవ్యవస్థను నిర్వీర్యం చేయడానికి బీజేపీ కుట్ర చేస్తుందన్నారు.సుందరీకరణ వేరు, ప్రక్షాళన వేరని, మూసీ నదిలో కలుస్తున్నది వందలాదిఫార్మా కంపెనీల కాలుష్యమేనని ముందు,వాటిని శుద్ధి చేయని కంపెనీలపై చర్యలు తీసుకోవాలని సీఎంకు సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సూచించారు. వనపర్తి జిల్లా వీపన గండ్ల మండల కేంద్రంలో నరసింహనగర్ ప్రాంగణంలో సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా 3వ మహాసభలు ఆదివారం అట హాసంగాప్రారంభమయ్యాయి.ఈ మహాసభ ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహి ంచారు. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్య దర్శి ఎం డి జబ్బార్ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహి ంచారు. ఈ మహాసభకు ముఖ్య వక్తగా తమ్మినేని వీరభద్రం హాజరై ప్రసంగించారు. గత బీఆర్ఎస్ అయినా నేటి కాంగ్రెస్ ప్రభుత్వమైనా పేదలకు నష్టం కలిగించే కార్యక్రమాలు చేస్తున్నా యని ఆయన విమర్శించారు. అనంతరం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ,సాగర్ మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా చిన్న సన్నకారు రైతులకు రుణాలు ఇచ్చేందుకు ఉన్న సహకారవ్యవస్థను నిర్వీర్యం చేయడానికి బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు 14 లక్షల కోట్లు మాఫీ చేసిందని, రైతులకు మాత్రం రుణమాఫీ చేయడానికి చేతులు రావడంలేదని మండిపడ్డారు. మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధా నాలను అవలంబిస్తుందన్నారు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని చేసిన రైతాంగ పోరాటం వీరోచిత పోరాటం అని కొనియాడారు. ఈ పోరాటాల వల్ల నల్ల చట్టాలను అమలు చేయ మని దేశ ప్రధాని రైతులకు క్షమాపలు చెప్పిన సంఘటన రైతంగ పోరాట ఫలితమే అన్నారు. సహకార సంఘాల ద్వారా చిన్న సన్నకారు రైతులకు రుణాలు ఇచ్చేందుకు ఉన్న సహకారవ్యవస్థను నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తుందన్నారు.



స్వామినాథ సిఫార్సును అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వరికి బోనస్ ఇస్తామని చెప్పి తీరా సన్న రకానికి దొడ్డు రకానికి ఇయ్యమని చెప్పడం దారుణం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీపై 25 వేల కోట్ల కోత విధించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిక విధానాలపై భవిష్యత్తులో చేపట్టే పోరాటాలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇల్లు కూల్చడం కాదు కట్టడమే గొప్ప అని, ఇండ్ల నిర్మాణానికి నాలా, రిజిస్ట్రేషన్, ఎలక్ట్రిసిటీ తదితర అన్ని అను మతులు ఇచ్చినా అధికార యంత్రం గాని శిక్షిస్తారా అని ప్రభు త్వాన్ని ప్రశ్నించారు. సుందరీ కరణ వేరు, ప్రక్షాళన వేరని, మూసీనదిలో కలుస్తున్నదని, వందలాదిఫార్మా కంపెనీల కాలుష్య మేనని ముందు, వాటిని శుద్ధి చేయని కంపెనీలపై చర్యలు తీసుకో వాలని సీఎంకు సూచించారు. వ్యవసాయ కూలీలకు 12వేల, మహిళలకు 2500, స్కీం వర్కర్లకు వేతనాల పెంపు తదితర వాటిని ఎప్పటిలోగా అమలు చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. దేశంలో కుల మతాల పేరుతో విషయం చెబుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని సామాజిక శక్తులు,కమ్యూనిస్టులు, మేధావులు ప్రభుత్వ వ్యతిరేక చర్యలను అడ్డుకోవాలన్నారు. పాలన చేస్తే ప్రజాస్వామ్యం లేకుండా కేసీఆర్ పాలిస్తే.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా సీఎం రేవంత్ వ్యవహరిస్తున్నాడని ఘాటుగా విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్ రాములు, భూపాల్, కిల్లె గోపాల్, సీనియర్ నాయకులు ఆర్ రాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పుట్టఆంజనేయులు, బాల్‌రెడ్డి, లక్ష్మి, మేకల ఆంజనేయులు నాయకులు పాల్గొన్నారు.



కార్యకర్తలకు అండగా ఉంటా

- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ- మిడ్జిల్

ఆపదలో ఉన్న కార్యకర్తలు అందరికీ అండగా ఉంటానని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన వాటర్ మ్యాన్ యాదయ్య భార్య గెల్వమ్మా అనారోగ్యంతో మరణించడంతో స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి వారి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. గెల్వమ్మ మరణం కుటుంబ సభ్యులకు తీరనిలోటని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్, పిఎసిఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ లు రాధికా వెంకట్ రెడ్డి, సంయుక్తరాణి జైపాల్ రెడ్డి,నారాయణ రెడ్డి,మంజుల భాస్కర్, మంగమ్మ శ్రీనివాస్ నాయకులు గంజి శేఖర్, కరుణాకర్ రెడ్డి, ఆచారి, రాఘవేందర్ ,శ్రీనివాసులు,గోపాల్ ముదిరాజ్, భాస్కర్ చారి,రామకృష్ణ, వరుణ్ రాజ్,ప్రశాంత్ ముదిరాజ్, శేఖర్ యాదవ్,జగదీశ్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం సంతలో ఉచిత భోజనం



నవతెలంగాణ నవాబ్ పేట

నవాబు పేట మండల కేంద్రానికి సంత కొరకు (అంగడి)చుట్టు ముట్టు గ్రామాల నుండి వచ్చే ప్రజల కొరకు జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత భోజనం విజయవంతంగా కొనసాగుతోంది.ఈ కార్యక్ర మంలో జేకే ట్రస్ట్ డైరెక్టర్ లు నర్సింహ చారి సుధాకర్ చారి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టంకర నిరంజన్,కాంగ్రెస్ యువ నాయకులు తీగలపల్లి ఆశన్న,ఆఫీసు ఇంచార్జ్ నాగలింగం,దేవరకొండ రఘు,జోగు చందు పాల్గొన్నారు

వివాహ వేడుకలో కాంగ్రెస్ నాయకులు..

నవతెలంగాణ- నవాబ్‌పేట

మండల పరిధిలోని గురుకుంట గ్రామంలో పల్లెమోని కృష్ణయ్య కుమారుడు వెంకటేష్, శిరీష వివాహ కార్యక్రమంలో మండల గ్రామ కాంగ్రెస్ నాయ కులు కోట్ల రాజేష్ శ్రీహరి రాజశేఖర్ బంక ఆంజనేయులు నర్సింహులు మచ్చేందర్ పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



సీపీఐ(ఎం) 20వ జిల్లా మహాసభలు విజయవంతం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.రాములు
- ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు
- బండమీది పల్లి లోని గొర్రెల పరిశోధన కేంద్రం భూములను పరిరక్షించి ఉనికిని కాపాడాలి



నవతెలంగాణ జడ్చర్ల

విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన జిల్లా కార్యదర్శి ఏ రాములు ఆదివారం అంబేద్కర్ కళాభవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ సీపీఐ(ఎం)జిల్లా 20వ మహాసభలు జడ్చర్ల లో ఈనెల 8 9వ తేదీలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క జిల్లా మహాసభలు గతంలో కంటే ఈ సభలు చాలా గొప్పగా నిర్వహించ బడ్డాయన్నారు. ప్రజల నుంచి కార్మికుల నుంచి గతం లో కంటే ఇప్పుడు చాలా సపోర్టుగా నిలిచారన్నారు. 8,9 వ తేదీలలో జరిగిన మహా సభలకు అనేక మంది కార్మికులు హాజరయ్యారు సీపీఐ(ఎం) పేదల పక్షాన, కార్మికుల పక్షాన పనిచేస్తుందన్నారు. వారికి ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందన్నారు. మహాసభలో రెండవ రోజు జరిగిన ప్రతినిధుల సభలో జిల్లాలోని ప్రధానమైన తీర్మా నాలను చర్చించి ఆమోదించడం జరిగింది.

భవిష్యత్తులో ఈ అంశాలపై ప్రజా పోరాటాలు నిర్వహించాలని మహాసభ నిర్వహించింది ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన 6 గ్యారం టీల ను పకడ్బందీగా అమలు చేయాలి పాలమూరు యూనివర్సిటీకి 500 కోట్లు కేటా యించి యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలి. జిల్లా వ్యాప్తంగా అద్దే భవనంలో నడుస్తున్న గురుకు లాలను రెసిడెన్షియల్ స్కూలు కాలేజీలు వాటికి సొంత భవనాలు కేటాయించాలి పరిశ్రమలో కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. బండమీది పల్లి లోని గొర్రెల పరిశోధన కేంద్రం భూములను పరిరక్షించి ఉనికిని కాపాడాలి అలాగే చర్మ కారులకు ఇందిరమ్మ ఇండ్లు రుణాలు ప్రభుత్వం ఇవ్వాలి జిల్లాలోని సంఘటిత అసం ఘటిత పరిశ్రమల్లో కార్మికుల కనీస వేతనాలు అమలు చేయాలి జిల్లాకు ఒక ఐటీడీఏ ఏర్పాటు చేసి బడ్జెట్లో నిధులు కేటాయించి గిరిజన అభివృద్ధి చేయాలన్నారు.అలాగే కుల వివక్షత అంటరానితనం దళితులపై అంటరానితనం అరికట్టాలి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతాంగానికి హామీ ఇచ్చిన రైతులందరికీ రుణమాఫీ రైతు భరోసా పంటలకు మద్దతు ధర ప్రకటించాలన్నారు. ధరణి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి. వ్యవ సాయ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఉపాధికి అధిక నిధులు కేటాయించి ఉపాధి హామీ పని దినాలను 200లకు పెంచి రోజుకు 600 రూపాయల కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు కార్మిక భరోసా కింద 12 వేల రూపాయలు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు.

సీపీఐ (ఎం)నూతన జిల్లా కమిటీ ఎన్నిక



జడ్చర్ల : సీపీఐ(ఎం) 20 జిల్లా మహా సభలు జడ్చర్లలో 8 9వ తేదీల లో నిర్వహించు కోవడం జరిగింది. ఈ మహాసభలలో రెండో రోజు నూతన జిల్లా కమిటీ 16 మందితో ఎన్ని కున్నారు. ఐదుగురితో జిల్లా కార్య దర్శి వర్గం ఎన్నిక అ యింది. జిల్లా కార్యదర్శి గా ఏ రాములు ఎన్నికయ్యారు కార్యదర్శి వర్గ సభ్యులుగా కిల్లె గోపాల్, ఎన్ కురుమూర్తి ,కురుమయ్య, వి పద్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులు గా పి జగన్, బి చంద్రకాంత్ ,ఎం దీప్లా నాయక్, రవి కుమార్ ,కురుమూర్తి, జీ నర సింహులు, జి.రాజ్‌కుమార్, ఏ లక్ష్మయ్య, ఎన్నుకోబడ్డారు నూతన కార్య దర్శిని ఆదివారం అంబేద్కర్ కళాభవన్‌లో శాలు వాలతో సత్కరించి అభినం దనలు తెలిపారు.

వరుసగా మూడోసారి జిల్లా కమిటీ ఎన్నిక : పి జగన్

వరుసగా మూడోసారి జిల్లా కమిటీలో ఎన్నిక చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. నాపై నమ్మకం ఉంచి ఎన్నిక చేసినందుకు పార్టీకి ఎల్లవేళలా అండగా ఉంటూ కార్మికుల సమస్యల పట్ల పోరాటాలు చేస్తూ సమస్యలను పరిష్క రించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ -పెబ్బేరు



పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లెలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు అధనంగా రూ. 500 బోనస్ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గౌని కోదండ రామిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గౌని యుగంధర్ రెడ్డి, కంచిరావుపల్లి కిష్టన్న, జయపాల్ రెడ్డి, మధు నాయుడు, లింగారెడ్డి, సాయి ప్రసాద్, గ్రామ పెద్దలు హమాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

మెడిసిన్ విద్యార్థినికి నాయకుల అభినందనలు

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలం అజ్జకోలు గ్రామానికి చెందిన మాజీ వార్డ్ సభ్యులు కుర్వ మంజుల సుదర్శన్ కూతురు కుర్వ ప్రీతి నీట్‌లో ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్‌లో సీటు సాధించింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, జర్నలిస్టు పల్లెపాగ విజయ్ కుమార్ తదితరులు ఆదివారం అభినందించారు. కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు తోకలి రవి, బీసీ పొలిటికల్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, కుర్వ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత ఆదివాసి ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్రం జనరల్ సెక్రెటరీగా ఎరుకలి బాలకృష్ణ ఎన్నిక

నవతెలంగాణ-గండీడ్

అఖిల భారత ఆదివాసి ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్రం జనరల్ సెక్రెటరీగా మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం రంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎరుకలి బాలకృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్స్ దేవరకొండ వెంకటేశ్వర్లు,గుబ్బల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహి ంచారు.ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన ఎరుకలి బాలకృష్ణ మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల ఎస్సీ,ఎస్టీ,ఆదివాసి ఉద్యోగుల సమస్యలపై పోరాడుతూ వారి సమస్యల పరిష్కారం జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు.బహుజన భావజాలంతో స్థాపించబడిన మొట్టమొదటి ఆదివాసి ఉద్యోగుల సంఘం ఇదేనని,బహుజన నినాదంతో ప్రతి ఒక్కరి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడానికి అఖిలభారత ఆదివాసి ఉద్యోగుల సంఘం ఎప్పటికీ పనిచేస్తుందన్నారు.తనపై నమ్మకంతో అఖిల భారత ఆదివాసి ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా నియమించిన దేవరకొండ వెంకటేశ్వర్లు,గుబ్బల నాగేశ్వరరావు రావు లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

20 ఏళ్ల తర్వాత జిఆర్ కేబుల్ ఉద్యోగులు



నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడ గ్రామ శివారులో గల జి.ఆర్ కేబుల్ పరిశ్రమ గత 20 సంవత్సరాల క్రితం మూత పడింది. పరిశ్రమ యాజమాన్యం.. కార్మికుల కోరిక మేరకు ఆదివారం పరిశ్రమ ఆవరణలో పూర్వపు ఉద్యోగుల సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అప్పుడు పరిశ్రమలో చేస్తునప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించి వారి వారి బాగోగులు తెలుసుకున్నారు.

సమగ్ర కుటుంబ సర్వే దేశానికే ఆదర్శం

నవాబ్ పేట :రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దేశానికి ఆదర్శం కావాలని లంబాడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు మూడవత్ సంతోష్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన ఆలో చనను మార్చుకొని జాతీయస్థాయిలో కులగణన చేపట్టాలని కోరారు. మండలంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక,రాజకీయ, విద్య, ఉపాధి,కుల సర్వేను ఆదివారం కాకర్జాల తండా సర్వేలో పాల్గొని సర్వే విధానాన్ని పరిశీలించారు.కులగణన చేపడితే దేశంలో సామాజిక అస మానతలు పెరుగుతాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొనడంలో వాస్తవం లేదన్నారు. సర్వేతో బీసీలకు, ఎస్టీలకు,ఎస్సీలకు వారి కులాల వారీగా లెక్కలు తెలిస్తే రిజర్వేషన్లు,అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు,నిధుల కేటాయింపు సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రధాన ఉపాధ్యాయులు రమేష్,కారోబార్ తదితరులు పాల్గొన్నారు.



అభయ అత్యాచార దోషులను శిక్షించాలి: ఐద్వా

నవతెలంగాణ- వనపర్తి

అభయ అత్యాచార కేసు దోషులను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ.లక్ష్మి, జి.సాయిలీల రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అభయ అత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలంటూ ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఐద్వా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే వైద్యురాలిపై పాసవిక దాడికి పాల్పడి హత్య చేసిన దోషులను వదిలేయడం దుర్మార్గమన్నారు. ఘటన జరిగి మూడు నెలలు గడుస్తున్నా దోషులకు శిక్ష పడకపోవడం ప్రభుత్వ తీరుకు నిదర్శనమన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును తక్షణమే ఆమోదించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా సాధికారికకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 25 శాతం బడ్జెట్ కేటాయించి వారి రక్షణ, విద్య, ఆరోగ్యం, ఉపాధికే ఖర్చు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో డ్రగ్స్, మద్యం, సెక్స్ సినిమాలు, సెక్స్ సాహిత్యం వల్ల అత్యాచారాలు పెరుగుతున్నాయని తక్షణం వాటిని నియంత్రించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కోశాధికారి కవిత, ఉమా, రేణుక, రాణి, శాంతమ్మ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు పట్టణంలోని మూడో వార్డు టీసీ కాలనీలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఆదివారం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్ సర్వే ఫాంలో నమోదు చేస్తున్న వివరాల ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని, ఎన్యుమరేటర్‌కు తమ పూర్తి వివరాలను తెలియజేయాలన్నారు. ఆయన వెంట ఆర్డీవో సుబ్రమణ్యం, తాసీల్దార్ లక్ష్మీ, మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ గణేష్, ఎంఈఓ ఎస్.జయరాములు, మూడో వార్డు సూపర్ వైజర్ రాధా తదితరులు ఉన్నారు.

కదం తొక్కిన ఎర్రదండు

- అట్టహాసంగా సీపీఎం జిల్లా మహాసభలు ప్రారంభం
- వీపనగండ్ల మండల కేంద్రంలో భారీ ర్యాలీ
- ఆకట్టుకున్న డప్పు కళాకారుల ఆటా పాట, మహిళలు, కార్యకర్తల కోలాటం
- హాజరైన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు







వీపనగండ్ల మండలం కేంద్రంలో ఆదివారం సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా మూడో మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, టీ.సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కిల్లె గోపాల్, ఆర్.వెంకట్ రాములు, భూపాల్ హాజరు కాగా పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకుడు తూంకుంట భాస్కర్‌రెడ్డి పార్టీ నాయకులు చేపట్టిన బైక్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన భారీ ర్యాలీలో కార్యకర్తలు, మహిళలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీలో డప్పు కళాకారుల విన్యాసాలు, మహిళలు, పార్టీ కార్యకర్తల కోలాటాలు అక్కట్టుకున్నాయి. సాయంత్రం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో తమ్మినేని వీరభద్రం, పార్టీ రాష్ట్ర నాయకులు ప్రసంగించారు.

నవతెలంగాణ- వీపనగండ్ల

భూములు పంచిన చరిత్ర ఎర్రజెండాది

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్

నవతెలంగాణ- వీపనగండ్ల



సమావేశంలో మాట్లాడుతున్న జబ్బార్

భూస్వాముల స్వాధీనంలో ఉన్న భూములను పేదలకు పంచిన చరిత్ర ఎర్ర జెండాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ అన్నారు. వీపనగండ్ల మండల కేంద్రంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న సీపీఎం జిల్లా మూడో మహసభల్లో జబ్బార్ మాట్లాడుతూ మండలానికి చెందిన మానికి చెందిన కామ్రేడ్ నరసింహ విద్యార్థి దశ నుండి ప్రజల సమస్యల పరిష్కారం కోసం, భూపంపిణీ పోరాటం, అంబలి కేంద్రాలు నిర్వహణలో చురుకుగా పాల్గొనేవారన్నారు. మతోన్మాదులు, నక్సలైట్లు, భూస్వాములు ఓర్వలేక నరసింహ పై బాంబులు దాడి చేసి చంపారని అయినా ఉద్యమం ఆగలేదన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు. మూడు సంవత్సరాల్లో జిల్లాలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించామన్నారు. కరువు సంభవించినప్పుడు ఈ ప్రాంతంలో అంబలి కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల ఆకలి తీర్చిన చరిత్ర సీపీఎం పార్టీదన్నారు. కరువు సంభవించినప్పుడు గుమ్మడం గ్రామా నికి అప్పటి మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వచ్చినప్పుడు కరువు పెన్షన్లు మంజూరు చేయాలని తమ పార్టీ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేయగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పదివేల మందికి పెన్షన్లు పంపిణీ చేశారన్నారు. 98 జీవో ప్రకారం నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని తమ పార్టీ ఆధ్వర్యంలో హైద రాబాద్ వరకు పాదయాత్ర చేపట్టి మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ఆధ్వర్యంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అంద జేయగా అప్పట్లో కొంతమంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇచ్చారన్నారు. మిగిలిన వారికి ఇప్పట్టి వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన 4,500 మంది నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. చిన్నంబావి మండలంలో గత సంవత్సరం సాగునీరు అందక 10వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, ఈ ఖరీఫ్ సీజన్లో భారీ వర్షాలకు నాలుగు వేల ఎకరాల్లో రైతులు పంటలు నష్టపోయారన్నారు. వారికి నేటికీ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు రక్షణగా ఎర్రజెండా ఉంటుందని జబ్బార్ అన్నారు.

కేరళ తరహా మద్దతు ధర చెల్లించాలి

- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్, జాన్‌వెస్లీ



సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ, టీ.సాగర్

రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్, జాన్‌వెస్లీ మాట్లాడుతూ కేరళ రాష్ట్ర తరహా రైతులకు మద్దతు ధర అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు రూ.14 లక్షల కోట్లు మాఫీ చేసిందని, రైతులకు మాత్రం రుణమాఫీ చేయడానికి చేతులు రావడంలేదని మండిపడ్డారు. మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్నారు. వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని రైతులు చేసిన పోరాటం వీరోచితమని అని కొనియాడారు. ఈ పోరాటాల వల్ల నల్ల చట్టాలను అమలు చేయమని ప్రధాని రైతులకు క్షమాపణలు చేశారని గుర్తు చేశారు. సహకార సంఘాల ద్వారా చిన్న, సన్నకారు రైతులకు రుణాలు ఇచ్చేందుకు ఉన్న సహకారవ్యవస్థను నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తుం దన్నారు. స్వామినాథన్ సిఫార్సును అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేరళ ప్రభుత్వం రుణ విమోచన చట్టం చేసిందన్నారు. కేరళ పండ్లు, కూరగాయలకు మద్దతు ధర చట్టం ఎలా చేసిందో ఇక్కడ కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లుతో రైతులపై అదనపు భారం పడుతుందన్నారు. ఈ ప్రాంత బీజేపీ ఎంపీలకు రైతులకు మద్దతు ధర అమలు చేయాలని పార్లమెంట్లో మాట్లాడే దమ్ము లేదని విమర్శించారు. కాంగ్రె స్ ప్రభుత్వం ఎన్నికల ముందు వరికి బోనస్ ఇస్తామని చెప్పి తీరా సన్న రకానికే ఇస్తామని దొడ్డు రకానికి ఇయ్యమని చెప్పడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీపై 25 వేల కోట్ల కోత విధించిందని, ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిక విధానాలపై భవిష్యత్తులో చేపట్టే పోరాటాలు భాగస్వాములు కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, వెంకట్‌రాములు, భూపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు మేకల ఆంజనేయులు, పుట్టాంజనేయులు, లక్ష్మి, గోవి, మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు తుంకుంట భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మహబూబ్ పాషా, కృష్ణయ్య, రాజు, మండల నాయకులు మురళి , ఆశన్న, ఈశ్వర్, సిహెచ్ వెంకటయ్య, మౌలాలి, రవి ప్రసాద్, ఖాజా హుస్సేన్, వి.కృష్ణయ్య, బాలగౌడ్, కురుమయ్య, రాముడు, ముత్యాలు, రామచంద్రయ్య గౌడ్, శేఖర్ రెడ్డి, నిరంజన్, వెంకటయ్య, ఆది, నవీన్, రామకృష్ణ, రామన్ గౌడ్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల, ప్రజానాట్యమండలి కళాకారులు ఆంజనేయులు, వెంకటస్వామి, శివ, నాగరాజు, మహబూబ్‌సాని, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు స్వాగతం పలుకుతున్న జిల్లా నాయకులు



మహిళా కార్యకర్తల కోలాటం..



కళాకారుల ఆటా..పాట..



డప్పు కళాకారుల విన్యాసాలు



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పార్టీ కార్యకర్తలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
సోమవారం నవంబర్ 11, 2024 www.navatelangana.com

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా బి.శివ వర్మ



నవతెలంగాణ -కొల్లాపూర్ రూరల్

సీపీఐ(ఎం) నూతన మండల కార్యదర్శిగా బి.శివ వర్మను ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం) కొల్లాపూర్ ద్వితీయ మహాసభలో కొల్లాపూర్ పట్టణంలో నిర్వహిం చారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు సమక్షంలో మహాసభ ప్రతినిధులు ఎన్నుకున్నారు. కమిటీ మండల కార్యదర్శి గా బి.శివ వర్మ, కమిటీ సభ్యులుగా, ఎండీ.సలీం, బాలపీర్, కిరణ్, అశోక్, లలిత , రామకృష్ణ, మధు, బి.రాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భం గా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ మహాసభలో తీర్మానాలు చేశామని తెలిపారు.

ఘనంగా టిప్పు సుల్తాన్ జయంతి



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ పట్టణంలో ముస్లిం హక్కుల సాధన సమితి, ఆధ్వర్యంలో టిప్పు సుల్తాన్ జయంతి ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఏండి.నిజాముద్దీన్ మాట్లాడుతూ టిప్పు సుల్తాన్ దేశ స్వతంత్రం కొరకు తన ప్రాణాలను అర్పించినటువంటి గొప్ప దేశభక్తుడు చెప్పడం జరిగింది. అతి చిన్న వయసులో తండ్రితో పాటు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా అనేక యుద్ధాలు చేసి బ్రిటిష్ వారికి కంటిమీద కొనుకు లేకుండా చేసినాడు చివరకు అతని బ్రిటిష్ వారితో యుద్ధం చేస్తూ అమరుడైనాడు ఇలాంటి మహావీరుని పుట్టినరోజు నాడుస్మరించుకోవడం సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎండి.సలీం, ఎండి.సాదిక్, హైమద్, ఎండి.హుస్సేన్, కాజా భాయ్, ఎండి.సాద్, కరీం, నుమాన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్‌లో సమస్యలను పరిష్కరించాలి

- పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు సంతోష్



నవతెలంగాణ-కల్వకుర్తి

సంక్షేమ వసతి గృహాలలో నెల కొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని పీడీఎస్ యూ రాష్ట్ర నాయకులు సంతోష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎస్సీ హాస్టల్‌ను స్థానిక నాయకులతో కలిసి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా సంక్షేమ వసతి గృహంలో నివాసం ఉంటున్న విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భోజనాలు ఎలా పెడుతున్నారు, కూరలు బాగానే ఉంటున్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో నివసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెట్టాల ని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల కడుపు కొట్టి ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. విద్యార్థులకు మినరల్ వాటర్ అందించాలని, సరిపోను బేడ్స్ ఇవ్వాలని కోరారు. చలికాలంలో విద్యార్థులకు హీట్ వాటర్ సరఫరా చేసే విధంగా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. హాస్టల్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులకు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

అన్నను చంపిన తమ్ముడు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

అన్న భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్న తమ్ముడు సొంత అన్నను చంపిన సంఘటన మండలంలోని రాళ్లచెరువు తండాలో చోటుచేసుకుంది. ఎస్సై నరేందర్ రెడ్డి వివరాల మేరకు గ్రామానికి చెందిన సభావాత్ గోపాల్, తన అన్న శీను భార్యతో గత కొంత కాలంగా వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. శనివారం అర్ధరాత్రి ఇంట్లో పడుకున్న శ్రీనును తలపై బలంగా కొట్టి హతమార్చినట్లు ఎస్సై తెలిపారు. శవాన్ని తనకు పిల్లను ఇచ్చిన అత్తగారి ఇంటి ముందర శవాన్ని పడేశారు. అత్త లక్ష్మి ఆదివారం ఉదయం తన ఇంటి ముందు శవాన్ని చూసి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి శ్రీనుగా గుర్తించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేశారు. శవాన్ని జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య శాంతి పదేళ్లలోపు ఇద్దరు పిల్లలు ఉన్నారు. పాత్లవత్ లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఓటర్ నమోదుకు దరఖాస్తు స్వీకరణ



నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలోని మండల పరిధి లోని ఆయా గ్రామాలలో ఆదివారం ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఆర్ఐ శంకర్ నాయక్, బీఎల్‌వోలు ఓటర్ల నుండి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ మాసమ్మ తదితరులు ఉన్నారు.

ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రమదానం



నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం గ్రామానికి చెందిన భక్తులు శ్రమదానంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో గడ్డి తొలగించారు. ఆలయ వెనుక భాగంలో వర్షాకాలం కారణంగా గడ్డి పిచ్చి మొక్కలు పెరగడంతో భక్తులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. భక్తుల ఇబ్బందులు గమనించిన భక్తులు గడ్డి పిచ్చిముక్కలు తొలగించి సమాధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిందం కృష్ణయ్య, వేణు, శ్రీధర్ ,రవికుమార్ రెడ్డి, మల్లేష్, పాండు, శ్రీకాంత్, దేవేందర్, శ్రీశైలం సాయినాథ్ రెడ్డి, కేధర్, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోపాలచారికి విశ్వకర్మ గ్లోబల్ లీడర్ అవార్డు



కందనూలు : మండలం తూడుకుర్తి పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గన్నోజు గోపా లచారి విశ్వకర్మ గ్లోబల్ లీడర్ అవార్డుకు ఎన్నిక య్యారు. ఈనెల 13న ఢిల్లీలోని అంబేద్కర్ భవన్ లో జరిగే కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. విద్య సాహిత్య రంగాల్లో చేసిన కృషికి ఈ అవార్డు ప్రకటించారు.

పత్తి రైతులకు మద్దతు ధర ఇవ్వాలి

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు



నవతెలంగాణ-తెలకపల్లి

పత్తి రైతులకు సీసీఐ ప్రకటించిన కనీస మద్దతు ధర ఇవ్వాలని నాగర్‌కర్నూల్ జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ జిల్లాలో రైతులు పెద్ద ఎత్తున పత్తి పంట సాగు చేశారని, అకాలవర్షాలకు పంటలు దెబ్బ తిన్నాయన్నారు. దాన్ని సాకుగా చూపుతూ సీసీఐ అధికారులు తేమ పేరుతో మద్దతు ధర ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారన్నారు. దీని ఫలితంగా పత్తి రైతులు మధ్య దళారీలను ఆశ్రయిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సీసీఐ అధికారులు ఎలాంటి షరతులు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పత్తి రైతులను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్, మండల కమిటీ సభ్యులు నందిపేట భాస్కర్, జగదీష్, విజయ గౌడ్, మల్లయ్య, గోరేటి కాశన్న, మైసమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

రహీం ఆశయాలను సాధిద్దాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు
- అమరవీరుల స్ఫూర్తితో సీపీఐ(ఎం)ను ముందుకు తీసుకెళ్తాం

నవతెలంగాణ-కందనూలు

రహీం ఆశయాలను సాధిద్దామని, అమరవీరుల త్యాగాలతో నిర్మించిన పార్టీని ముందుకు నడిపిస్తామని రహీం 35వ వర్ధంతి సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన రహీం వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ 1990 నవంబర్ 10వ తేదీన నక్సలైట్ల గుండాల చేతిలో హత్య కావించబడ్డ రహీం యొక్క ఆశయ సాధన కోసం కార్యకర్తలంతా ముందుకు నడవాలని పార్టీని పున నిర్మించే దాంట్లో కార్మికులంతా కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం సాధిస్తామని నక్సలైట్లు రాజ్యాధికారం పక్కకు ప్రజా సమస్యల కోసం పనిచేసే సీపీఐ(ఎం) నాయకులను హత్య చేయడం,



వారిని బెదిరించడం నక్సలైట్లుగా వారు ఒక దుర్మార్గమైన సిద్ధాంతంతో ముందుకు నడిచారన్నారు. రాత్రిపూట నక్సలైట్లుగా ఉదయం పూట వివిధ రాజకీయ పార్టీల తొత్తులుగా మారి సీపీఐ(ఎం) ఎదుగుదలను జీర్ణించుకోలేని నక్సలైట్లు అర్ధరాత్రి దొంగతనంగా ఇంటిపై దాడి చేసి తుపాకితో, గొడ్డళ్లతో నరికి హత్య చేయడం పాసవికమైన చర్య అన్నారు . నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సీపీఐ(ఎం) నాయకులు ప్రజలతో నిత్య సంబంధాలు పెట్టుకుని రాజీలేని పోరాటం చేస్తున్న కార్యకర్తలను ఎంతోమందిని పొట్టన పెట్టుకున్నారన్నారు. దీని మూలంగా అంతయ్య, నిరంజన్, కొట్టే పర్వతాలు తదితర నాయకులను అంత మొందించి పార్టీని తుదముట్టించాలనే లక్ష్యంతో పనిచేసిన నక్సలైట్లు ఈరోజు కనిపించకుండా పోయారన్నారు. వారి సిద్ధాంతాన్ని ఎక్కడ వదిలేశారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా అమరవీరుల త్యాగంతో వారు చూపించిన ఎర్రజెండాను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. దీనికోసం కార్యకర్తల సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, మండల కార్యదర్శి పొదిల రామయ్య, మంజుల, కమిటీ సభ్యులు కొంపల్లి అశోక్, సురేష్, మాజీ ఎంపీటీసీ ఏ.యాదయ్య, కేతపల్లి సత్యనారాయణ, కురుమయ్య, మధు, వెంకటేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నాయకుల ఘన స్వాగతం



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

విదేశీ పర్యటనలో భాగంగా లండన్‌లో వారం రోజులపాటు పర్యటించి ఆదివారం స్వదేశానికి తిరిగి వచ్చిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి నియోజకవర్గానికి చెందిన వివిధ మండలాల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కల్వకుర్తి, వెల్దండ, ఆమనగల్లు, మాడుగుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎయిర్‌పోర్ట్ వద్దకు చేరుకొని ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడిలే లక్ష్యంగా ఎక్సైస్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో లండన్‌లో వారం రోజులపాటు పర్యటించడం జరిగిందని గుర్తు చేశారు. నల్లమల్ల అటవీ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్న నేపథ్యంలో అక్కడ పర్యాటక కేంద్రాన్ని పరిశీలించి నల్లమల్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మా పర్యటన విజయవంతంగా ముగిసిందని ఎమ్మెల్యే వివరించారు. లండన్ దేశం ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.

దళితుల భూమిని కబ్జా చేసిన ఆ న్యాయవాది ఎవరూ..?

వారిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలి

- డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్

నవతెలంగాణ-కందనూలు

దళితుల భూమిని కబ్జా చేసిన ఆ న్యాయవాది ఎవరూ..? వారిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రం ఒక ప్రైవేట్ హాల్లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల పత్రికలలో, మీడియాలో వెలువడుతున్న కథనాల ప్రకారం దేశీ చిక్కాల గ్రామం నాగనూల్ పరిధిలో ఉన్న దళితుల భూమిని మూడున్నర ఎకరాల పైచిలుకు న్యాయవాది న్యాయం చేయమని వారు ఆయన వద్దకు వెళితే న్యాయం చేస్తానని నమ్మించి వారి భూమిని అక్రమంగా పట్టా చేసుకొని కోట్ల విలువ చేసే భూమిని రూ.30 లక్షలకు వారితో మాట్లాడుకోవడం అన్యాయమన్నారు. ఇలాంటి దగాకోరు విషయాలు మోసపూరిత విషయాలు జిల్లాలో చాలా జరుగుతున్నాయన్నారు. ఇలాంటి ఘటనలు సహించరానివన్నారు. కొందరు న్యాయం ముసుగులో న్యాయవాదుల ముసుగులో కోట్లకు పడగలెత్తుతున్నారన్నారు. రియల్ ఎస్టేట్‌తో, ఇతర భూమాఫియాతో చేతులు కలిపి భూములు చేతులు మార్చుకోవడమే కాకుండా పేదలకు తీవ్రమైన అన్యాయం చేస్తూ వారు ఆస్తులు కూడా పెట్టుకుంటున్నారన్నారు. వారిని సంప్ర దించిన బాధితులకు న్యాయం చేయకుండా అవతలి పార్టీ వారు ఇచ్చే నజరానాలకు అమ్ముడుపోతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. అలాగే బాధితులతో వేల రూపాయలు గుంజడం కాకుండా వారి



భూములను కూడా కబ్జా చేస్తున్న పరిస్థితి జిల్లాలో నెలకొన్నది. కావున పత్రికల్లో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక న్యాయవాది దళితుల భూమిని కబ్జా చేసిన ఘటనపై సమగ్ర స్థాయిలో విచారణ జరిపించాలన్నారు. ఇలాంటి వారికి గుణపాఠం చెప్పాలని, బాధితులకు న్యాయం జరపాలన్నారు. దీనికి ప్రత్యేక బాధ్యతగా జిల్లా కలెక్టర్, ఎస్పీ చొరవ చూపాలని ఆయన కోరారు. ఇలాంటి క్షమించరని అన్యాయాలను చూసి చూడనట్లుగా వదిలేయకుండా కఠినంగా వ్యవహరించడం వల్లనే వీటికి అడ్డుకట్ట వేయగలమన్నారు. తద్వారా ఇలాంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. దేశి ఇటిక్యాల దళితుల ఘటనపై విచారణ జరిపి నిజా నిజాలు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భగవంతు, శ్రీను, బాలయ్య, రాము, ఉషన్న, కృష్ణ, పరుశరాములు, ఠాగూర్, శివ, నాగరాజు, వెంకటస్వామి, జంగయ్య పాల్గొన్నారు.



డబుల్ ఓట్లు ఉంటే తొలగించాలి : కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025లో భాగంగా ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో డబుల్ ఓట్లు ఉంటే తనిఖీ చేసి తొలగించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలోని పోలింగ్ బూత్‌ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాలో డబుల్ ఓట్లు ఉంటే వాటిని ఫారం-7 ద్వారా తొలగించాలని, మార్పులు ఏమైనా ఉంటే ఫారం-8 ద్వారా చేయాలని సూచించారు. అన్ని పోలింగ్ బూతుల్లో ఓటర్ జాబితా ప్రదర్శించాలని బీఎల్ఓలను ఆదేశించారు. 1-1-2025 నాటికి 18ఏండ్లు నిండిన యువత ఫారం-6 ద్వారా ఓటర్‌గా నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకోసం బీఎల్ఓలు అందుబాటులో ఉంటారన్నారు. ఎవరైనా ఓటర్లు మృతి చెందితే పక్షంలో వారిని జాబితా నుంచి తొలగించాలని సూచించారు.

- **ఇంటింటి సర్వే పరిశీలన..**

సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మున్సిపాలిటీలోని బండారు నగర్‌లో ఎన్యుమరేటర్లు సర్వే చేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. సూపర్ వైజర్లు ఎన్యుమరేటర్లను పర్యవేక్షించాలన్నారు. ఎన్యూమరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, బీఎల్ఓలు, ఎన్యుమరేటర్లున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని బునాదిపురం గ్రామానికి చెందిన మన్నెమ్మ ఇటీవల మృతి చెందగా విషయాన్ని స్థానిక నేతలు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆదివారం స్థానిక నాయకులు బాధిత కుటుంబానికి నగదు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్, నాయకులు వనం మల్లేష్ యాదవ్, వెంకటేష్, శ్యాంసుందర్, ఆంజనేయులు, నాగన్న, రాముడు, సురేష్, బుచ్చిబాబుగౌడ్, రామకృష్ణ, చెన్నయ్య, మౌలాలి, కృష్ణయ్యగౌడ్, మేకల గోవిందు , టి.శివరాజు, మేకల రాముడు, బాలరాజు, అంబటి రాజు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది ఆదివారం పట్టణంలోని పలు కాలనీలలో సర్వే చేస్తుండగా అక్కడికి చేరుకున్న కలెక్టర్ సిబ్బందితో మాట్లాడి వివరాలు సేకరించారు. సర్వే సందర్భంగా ప్రజలు అన్ని విషయాలు స్పష్టంగా చెబుతున్నారా, ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అంటూ సిబ్బందిని ప్రశ్నించారు. స్టేషనరీ మీకు అందిందా అంటూ ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ పూర్తిగా సహకరించాలని కలెక్టర్ కోరారు. ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సిబ్బందికి సూచించారు. మున్సపాలిటీ పరిధిలో నూటికి నూరు శాతం సర్వేను సకాలంలో పూర్తి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అధికారులు అందుకు అనుకూలంగా పని చయాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ ఇబ్రహీం, తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్ రూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ బోరెల్లి కరుణ మహేష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి జూపల్లి





కృష్ణారావు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వే రాష్ట్రం అంతా ప్రారంభమయ్యిందన్నారు. సర్వే చేస్తున్న సిబ్బంది సర్వే వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని, ప్రజలు తమ పూర్తి వివరాలను సర్వే చేస్తున్న అధికారులకు ఇవ్వాలని, సర్వే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని ప్రజలకు తెలిపారు.

బల్మూరు : మండలంలో శనివారం నుంచి తెలంగాణ ప్రభుత్వం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ, కుల సర్వే ప్రారంభమైంది. మండలంలో సర్వేపరులను సజావుగా నిర్వహించాలని ఎంపీడీవో రాఘవులు తెలిపారు. సర్వే కార్యక్రమాన్ని నేడు రామ్ నగర్ మరియు బల్మూరు గ్రామ పంచాయతీ నందు సర్వే గురించి పరిశీలన చేయడం జరిగిందని అన్నారు. మండలంలో మొత్తం 89 బ్లాక్‌లు ఉన్నాయని తెలిపారు. మొత్తం 78 మంది ఎన్యుమరేషన్ గురించి సర్వేలో పనిచేయడం జరుగుతుందన్నారు. ఇందులో 59 మంది ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని, ఇద్దరు నాన్ టీచింగ్ స్టాఫ్ ఉన్నారన్నారు. ఇతర డిపార్ట్మెంట్స్ వాళ్ళు 17 మంది ఉన్నారు. టోటల్ సూపర్వైజర్స్ 8 మంది ఉన్నారని, మండలంలో ప్రస్తుతం 11,974 హౌసెస్ ఇండ్లు సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు . ప్రజలు అందరూ గ్రామాలలో మీ కుటుంబ వివరాలు అన్ని సక్రమంగా ఎన్యుమరేటర్‌తో చెప్పి సర్వేకు అన్ని విధాల అన్ని వివరాలు ఫిల్ అప్ చేయించుకోగలరని తెలిపారు.

ఊరుకొండ : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేను తప్పులు లేకుండా నిర్వహించాలని, ఎన్యుమరేటర్లకు ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఎంపీడీవో



కృష్ణయ్య తెలిపారు. ఆదివారం సమగ్ర సర్వేలో భాగంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని రేవల్లి, తిమ్మన్నపల్లి, ఊర్కొండ, ఊర్కొండపేట గ్రామాలను సందర్శించి, ఎన్యుమరేటర్లు చేపడుతున్న సర్వేను పరిశీలించారు. సర్వేలో ఉన్న ప్రశ్నలకు అనుగుణంగా కోడ్స్ నమోదు చేయుటకు ఎన్యూమరేటర్లకు పలు సూచనలు సలహాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే 6 మంది సూపర్ వైజర్లు వారికి కేటాయించిన బ్లాక్‌లకు వెళ్లి సర్వే సరళిని పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామ్ కోటి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఎన్యుమరేటర్లు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నేడు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల అందజేత



నవతెలంగాణ - నారాయణపేట/ మరికల్

కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఆర్డీవో కార్యాలయ ఆవరణలో సోమవారం అందజేస్తున్నట్లు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ. సలీం, కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్‌లు ఆదివారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు.నారాయణపేట నియోజకవర్గ పరిధిలోని దామ రగిద్ద, నారాయణపేట మండలం, నారాయణపేట పట్టణానికి చెందిన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి చెక్కులను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. అలాగే మరికల్ మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చిట్టెం పరిణికారెడ్డి చేతుల మీదుగా అందజేయనున్నట్లు మరికల్ మండల కేంద్రంలో ఆత్మకూరు రోడ్డుకు ఉన్నటువంటి సూర్య చంద్ర ఫంక్షన్ హాల్‌లో మరికల్ మండల, ధన్వాడ మండలంకు చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్‌ల లబ్ధిదారులకు అందించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు,యువకులు, కాంగ్రెస్ అభిమానులు, మండల ప్రజలు, లబ్ధిదారులు పాల్గొని చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలి

- అదనపు కలెక్టర్ నరసింహారావు



నవతెలంగాణ - గట్టు

సమగ్ర సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని అదనపు కలెక్టర్ నరసింహారావు అ న్నారు. ఆదివారం సమగ్ర సర్వేలో భాగంగా గట్టు మండలంలోని ఆలూరు గ్రామంలో చేపట్టిన సర్వేను అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి తప్పులు దొరలకుండా నమోదు చేయాలని అంగన్వాడి టీచర్లు, ఎన్యూమరేటర్లకు సూచించారు. ఈ నెల 20 లోపు సమగ్ర సర్వే నెంబర్ పూర్తి చేయాలన్నారు. ఇంటి యజమానులు సర్వేకు వచ్చిన సిబ్బందికి సహకరించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నయ్య , పంచాయతీ కార్యదర్శి డీ. టీ. శివకుమార్ , హెచ్ఎం రామన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ.. ఓటర్లుగా నమోదు చేసుకోండి : తహసీల్దార్

నవ తెలంగాణ - మరికల్



మరికల్ మండల కేంద్రంలో ఆదివారం ఓటర్ దినోత్సవం తహసీల్దార్ జమీల్ ఆధ్వర్యంలో ఓటర్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమం 01.01.2025 నాటికి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ కొత్త ఓటర్ నమోదు చేసుకోవడానికి ప్రత్యేక క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈ ప్రత్యేక క్యాంప్‌లో నూతన ఓటర్ నమోదుకు ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు సరి చేయుటకు, మరణించిన వ్యక్తులు వివరాలు తొలగించడంతో పాటు ఈ ప్రాం తం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మారిన ప్రతి ఓటర్ జాబితాలో మార్పునకు దరఖాస్తు చేసుకోవడానికి స్పెషల్ క్యాంప్ డే నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, బీఎల్ఓ హనుమంతు, నాగ మణి, చంద్రకళ, బాలసుధ, బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను పరిశీలించిన అధికారులు

నవ తెలంగాణ - ఊట్కూర్



మండలంలోని గ్రామాలలో జరుగుతున్న కులగణన సర్వేను ఆదివారం అధికారులు పరిశీలి ంచారు. మండలంలోని బిజ్వారంలో నోడల్ అధికారి ధనుంజయగౌడ్ ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్న విధా నాన్ని పరిశీలన చేశారు అలాగే ఊట్కూర్ మండలకేంద్రంలో చేపట్టి సర్వేను తహసీల్దార్ చింతా రవి నోడల్‌అధికారి ధనుంజయగౌడ్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సమగ్ర సర్వేకు సహకరించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్

నవతెలంగాణ - అలంపూర్



ప్రభుత్వ చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజల సహక రించాలని అలంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం అలంపూర్ మున్సిపాలిటీ పరిధి లోని పలు వార్డులను ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వంటి అంశాలపై సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తుందన్నారు. ఈ సర్వే వల్ల పట్టణంలోని అన్ని కులాల అభ్యున్నతితో పాటు, సామాజిక ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ అవకా శాలను మెరుగుపరచడానికి అవసరమైన ప్రణాళికల తయారు చేయడం, వాటిని అమలు పరచడానికి తోడ్పడుతుందన్నారు.పట్టణ ప్రజలు ఎన్యూ మరేటర్లకు సరియైన సమాచారాన్ని అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇంతియాజ్, సఖీనాబీ, సూపర్ వైజర్ నారాయణ, ఎన్యూమరేటర్లు అన్నపూర్ణ, యాదగిరి, రామకృష్ణ, పుష్పలత, ఈశ్వరయ్య, స్వరాజ్ బాబు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్


జోగులాంబ గద్వాల :



హమాలీ కార్మికుడు పరశురాముడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రేమోన్మాదికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగల్ల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం గొంగళ్ల రంజిత్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ నెల 6 న గజ్జలమ్మ వీధికి చెందిన కురువ పరుశురాముడు కూతురు ఐన మైనర్ బాలికపై అదే వీధికి చెందిన వినోద్ ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తున్న క్రమంలో ఆ బాలికను మధ్యలోనే చదువు మాన్పించారని, అయినా ఆ అబ్బాయి తీరులో మార్పు రాకపోవడంతో ఈ నెల 6న నేరుగా మైనర్ బాలిక ఇంటికి వెళ్లి వేధించడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తించడంతో అప్పుడే వచ్చిన ఆ బాలిక తండ్రినీ చూసి ఆ అబ్బాయి పరారయ్యాడని పేర్కొన్నారు. దీంతో మనస్థాపానికి గురైన పరుశురాముడు ఎన్నిసార్లు చెప్పినా తన కూతుర్ని వేధిస్తున్నాడని గతంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అబ్బాయి తీరు మారకపోవడంతో వారిని ఎదుర్కొనే బలంలేదని అవమాన భారంతో అదేరోజు ఆరో తారీఖు బుధవారం రైలుకి ఎదురెళ్లి ఆత్మహత్య చేసుకున్నారన్నారు. మైనర్ బాలికపై వేధింపులకు గురిచేసిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు , నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు విష్ణు నాయుడు, రంగస్వామి, ప్రేమ్ రాజ్, కార్తీక్, అంజి, కృష్ణ, రవి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ మెంబర్‌కు సన్మానం

నారాయణపేట :



హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ తరపున తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెం బర్‌గా నియమితులైన నన్నూరు నర్సిరెడ్డిని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంటు హడా కమిటీ మెంబర్ కందన్‌పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ రాములు యాదవ్ సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఓం ప్రకాష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ సర్వే నిర్వహించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి తప్పులు దొర్లకుండ సర్వేను విజయవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం గద్వాల మండలంలోని కురువపల్లి గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సర్వే ఫారంలోని ప్రతి ప్రశ్నకు తప్పనిసరిగా సమాధానం ఉండా లని, పూర్తి అవగాహన చేసుకుని ఫారం నింపాలని సూచించారు. సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రతి కుటుంబానికి సంబం ధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలని అన్నారు. సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుం టాయని, ప్రజల సందేహాలను నివృత్తి చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు బాధ్యతా యుతంగా వ్యవహరించాలన్నారు. సర్వేకు 56 అంశాలు ఉన్నాయని ప్రజల నుంచి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎంపీడీవో ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆదాయం అధికం.. అభివృద్ధి శూన్యం..?

- అభివృద్ధి నోచుకోని సబ్ మార్కెట్ యార్డ్
- కనీస సౌకర్యల లేమీపై రైతుల ఆగ్రహం
- సబ్ మార్కెట్ యార్డులో .. క్రయావిక్రయాలు జరుపాలని రైతుల వేడుకోలు





నవ తెలంగాణ - క్రిష్టా

మక్తల్ నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు, అనుసంధానంగా ఉన్నా కృష్ణ సబ్ మార్కెట్ యార్డు నుంచి ప్రభుత్వానికి సంవత్సరానికి కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా..అభివృద్ధి మాత్రం శూన్యం. మార్కెట్ యార్డు ముళ్ల పొదలు నిండుకొని పశువులు, పందులుకు నిల యంగా మారింది. మండలానికి సరిహద్దులో ఉన్న చెక్ పోస్ట్ మార్కెట్ ద్వారా, గోదాం రెంట్ల ద్వారా నెలకు లక్షల ఆదాయం మక్తల్ మార్కెట్ యార్డుకు ఏడాదికి కోట్ల ఆదాయాన్ని కృష్ణ సబ్ మార్కెట్ యార్డ్ సమకూరుస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. అయితే పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా మార్కెట్ యార్డును పట్టించుకునే వారు కరువయ్యారు. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన గోదాంలు, శిథిలావస్థకు చేరి, పడిపోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఇక్కడి మార్కెట్ యార్డ్‌ను అభివృద్ధి పరచలేకపోవడం ద్వారా ఇక్కడ పండించిన ధాన్యాన్ని కర్ణాటక రాష్ట్ర రాయచూర్ జిల్లా కేంద్రములోని గంజిలకు తరలించి విక్రయిస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. గత పదేళ్లుగా పాలక వర్గాలు అధికారం చెలా యించారే తప్పా అభివృద్ధిపై దృష్టి సారించలేదని రైతులు, ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.

కొనుగోళ్లు ప్రారంభించాలి..



మండలంలో నిర్మించిన సబ్ మార్కెట్ యార్డులో కొనుగోళ్లు ప్రారంభించాలి. పండించిన పంటలను దూర ప్రాంతాలకు వెళ్లి విక్రయించాల్సి వ స్తోంది. ధాన్యాన్ని నిల్వ చేసుకోవడానికి గోదాం కూడా ఉంది. సిబ్బంది , భద్రత లేకపోవడంతో రైతులు ఎవరూ తమ పంటలను దాచుకోవడంలేదు.

- ఈరప్ప, రైతు, సుకుర్ లింగంపల్లి గ్రామం.

మార్కెట్ లేక అవస్థలు..



రైతుల కోసం నిర్మించిన సబ్ మార్కెట్ యార్డులలో కొనుగోలు జరుపక పోవడంతో రైతులు ఆవస్తులు పడుతున్నారు. మార్కెట్ యార్డ్ నిర్మిం చారే తప్ప కొనుగోలు లేకపో వడంతో గోదాం నిరుపయోగంగా మారింది. ముళ్ళపొదలు చెట్లతో నిండి ఉన్నప్పటికీ పట్టించుకునే దిక్కులేదు.

- వై. శివప్ప, మక్తల్‌మాజీమార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్

మార్కెట్‌యార్డ్‌ను అభివృద్ధి చేయాలి..



గత పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల సబ్ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నోచుకోక ముళ్లపొదలతో నిండుకు పోయింది. ఆదాయం అధికమున్న మార్కెట్ యార్డ్‌ను అభి వృద్ధి చేయాలి. వచ్చిన నిధు లతో మార్కెట్ యార్డ్‌ను అభివృద్ధి పరిచి క్రయవిక్రయాలు జరిపించాలి.

- సోమశేఖర్ గౌడ్, కృష్ణా సింగిల్ విండో డైరెక్టర్

మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తాం..



మక్తల్ మార్కెట్ కమిటీకి కృష్ణ సబ్ మార్కెట్ యార్డ్ నుంచి ఆదాయం వచ్చేది వాస్తవమే. ఆ ప్రాంత రైతుల క్రయ విక్రయాలకు మెమోరండం సమ ర్పిస్తే.. సమగ్ర నివేదికను ఉన్నత అధికారులకు సమర్పించి వారి ఆదేశాలు వస్తే.. కృష్ణ సబ్ మార్కెట్ యార్డ్‌ని అభివృద్ధి పర్చేందుకు కృషి చేస్తాం.

- మక్తల్ మార్కెట్ యార్డ్ కార్యదర్శి చంద్రశేఖర్

రేపు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ - నారాయణపేట



డ్వాక్రా మహిళల డిమాండ్‌లు నెరవేర్చాలని కోరుతూ ఈ నెల 12న (మంగళవారం)దామరగిద్ద మండల తహసీల్దార్ కార్యాలయం ముందు జరుగు ధర్నా ను జయప్రదం చేయాలని ముస్తాపేట, వత్తుగుండ్ల, ఉడుమల్ గిద్ద గ్రామాలలో ఆదివారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు మాట్లాడుతూ నారా యణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని ముస్తాపేట, వత్తుగుండ్ల, ఉడుమల్ గిద్ద గ్రామంలో డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, ఎన్నికలకు ముందు మహిళలకు ప్రతి నెల రూ 2,500 ఇస్తామనిన, అర్హులైన మహిళలందరికి ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్, రేషన్ కార్డులు మంజూరు చేయాలని, అభయ హస్తం డబ్బులు తిరిగి మహిళలకు ఇవ్వాలని, డ్వాక్రా మహిళలకు బీమా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నిక

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



జోగులాంబ గద్వాల జిల్లా రైస్ మిల్లర్స్ ఓనర్స్ అసోసియేషన్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా రామలింగేశ్వర కామ్లే, జనరల్‌సెక్రెటరీగా జీ. సుదర్శన్, కోశాధికారిగా జీ.శ్రీని వాసులు, ఉపాధ్యక్షులుగా జీ నరసింహులు , ఏం నారాయణ, జాయింట్ సెక్రె టరీగా వినోద్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా సీ.సతీష్‌కుమార్, స్వామి, దినేష్, ఈరన్న, మదన్ మోహన్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రగల్బాలు మాని పాలనపై దృష్టి సారించాలి

- బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రగల్భాలు మాని పాలనపై మీద దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూసీ నది ప్రక్షాళన కంటే ముందు ముఖ్యమంత్రి తన కంపు నోరు ప్రక్షాళన చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు అన్నారు. సీఎం పాదయాత్రలో కేసీఆర్‌పై తిట్ల పురాణంకే సరిపోయిందని, మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ సాధకుడు, తండ్రి వయసున్న కేసీఆర్‌పై రేవంత్ నోటికొచ్చినట్లు మాట్లాడటం పట్ల తీవ్రంగా ఖండించారు. తప్పు మీద తప్పు చేసి.. పొగరుగా ప్రవర్తిస్తున్న ముఖ్యమంత్రి తీరును తెలంగాణా ప్రజలు గమనిస్తున్నారన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన గొప్ప వ్యక్తిపై చేసిన వ్యాఖ్యలు హేయమని అన్నారు. నీలా వికృతంగా మాట్లాడే ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూసి ఉండమని అన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని, అభివృద్ధి పథంలో నడిపిన గంభీరమైన చరిత్ర బీఆర్ఎస్‌ది అని, బ్యాగులు మోసి, బ్యాగులు పంచి అడ్డ తోవలో అధికారంలోకి వచ్చిన నీచ చరిత్ర కాంగ్రెస్‌ది అన్నారు. ప్రగల్బాలు మాని పాలనపై దృష్టి పెట్టాలన్నారు. నిరంకుశత్వం వీడి నిర్మాణాత్మక నిర్ణయాలపై శ్రద్ధ వహించాలని, తెల్లారితే కేసీఆర్ తలుచుకునేది నువ్వే, కేసీ ఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం ఎవరితరం కాదన్నారు.

కులగణనలో ఉపాధ్యాయులను మినహాయించాలి

- సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్‌గౌడ్

నవ తెలంగాణ - ఊట్కూర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన కోసం ప్రభుత్వ ఉపాధ్యాయులను వినియోగించి ఒక పూట బడులు నిర్వహించడం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడానికేనని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే చేయడం కోసం ప్రభుత్వ ఉపాధ్యాయులను ఉపయోగించడం, ప్రాథమిక పాఠశాలలో ఈ నెల 6 నుంచి 30 వరకు ఒకపూట పాఠశాలను నిర్వహించడం సరికాదని పేర్కొన్నారు. ఒకపూట బడుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యాబోధన సరిగా అందకపోవడమే కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యపై పెను ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కులగణనలో ఉపాధ్యాయులను మినహాయించి ఇతర ఉద్యోగులతో సర్వే చేపట్టాలని కోరారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన

నవ తెలంగాణ - క్రిష్టా

కృష్ణ మండల కేంద్రంలో మూడు రోజులుగా బొడ్రాయి ప్రతిష్టాపనోత్సవాలు ఘనంగా జరిగాయి . ఆదివారం ఉదయం 6 గంటలకు వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ బొడ్రాయిని ప్రతిష్ఠించారు. గ్రామపెద్దల సమక్షంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అగ్నిప్రతిష్టాపర, చండీహోమం, బొడ్రాయి ఊరేగింపు, అభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు గ్రామ పొలిమేరలలో కట్టు పోశారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈసందర్భంగా వృషభ లింగేశ్వరా మహాస్వాములు, సోపానాథ్ మహాస్వాములు, పంచమ సిద్ధలింగ మహాస్వాములు, క్షీర లింగేశ్వరా మహాస్వాములు, ప్రత్యేక ప్రవచనాన్ని భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి కొండయ్య, సోమశేఖర్ గౌడ్, తదితర ప్రజా ప్రతినిధులు, నాభి శిలా విగ్రహం ప్రతిష్టపన కమిటీ సభ్యులు మంజునాథ్,నాగేంద్ర,రతన్,కృష్ణ, సోలాపూర్ నాగేంద్ర, రెడ్డి, బాబు, శక్తి సింగ్ తాకూర్, దిలీప్, జగన్నాథ్ నాయక్, శంకర్ నాయక్, సంగప్ప, లక్ష్మి సింగ్ ఠాకూర్, నాగేంద్ర, ప్రజాప్రాతినిధులు అంజన్నమ్మ సురేష్, శంకరప్ప, జవర్ లాల్, కిష్టప్ప, తాయప్ప గౌడ్, మహేష్, తిమ్మాప, అరవింద్, నాగేష్ కోరి, నాగరాజ్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.





ఘన సన్మానం..

కృష్ణ మండల కేంద్రంలో ఆదివారం జరిగిన బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని తన సొంత ఖర్చు లతో నిర్వహించిన రతన్‌సింగ్ సేవాసమితి వారిని ఘనంగా సత్కరి ంచారు. ఈ సందర్భంగా మండల అయ్యప్ప స్వామి మాల సేవా సంఘం ఆధ్వర్యంలో రతన్‌సింగ్ సేవా సమితి సభ్యులను శాలువా పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల సేవా సంఘం మహదేవ్, తదితర అయ్యప్ప మాల భక్తులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- తహసీల్దార్ సతీష్‌కుమార్



రైతుల సమస్యలను, ధరణి దరఖాస్తులు పెండింగ్లో ఉండకుండా పరిష్క రించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తహసీల్దార్ సతీష్ కుమార్ నవ తెలంగాణకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

నవ : మండలంలో ప్రధానంగా ఏ సమస్యలు ఉన్నాయి..?

తహసీల్దార్ : ప్రస్తుతం భూ సమస్యలు పరిష్కారం అవుతున్నాయి, వెంటనే పరిష్కరిస్తున్నాం. ప్రస్తుతానికి 27 భూ సమస్యలు ఉన్నాయి. అవి కూడా పరిష్కరిస్తున్నాం.

నవ : మండలం ఏ ఏ గ్రామాలలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయి..?

తహసీల్దార్ : పెద్దగ సమస్యలు ఎక్కడా లేవు ఎప్పటికప్పుడు పై అదికారులుతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తున్నాం.

నవ : ధరణి రిజిస్ట్రేషన్లు రోజుకు ఎన్ని జరుగుతున్నాయి..?

తహసీల్దార్ : రోజుకి ఆరు , ఏడు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి.

నవ : గ్రామాలలో రెవెన్యూ సిబ్బంది లేకపోవడంతో పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయా..?

తహసీల్దార్ : అధికారులు లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పంచనామ చేయడం, తదితర పనులలో అవసరం పడుతోంది. ఫిర్యాదులు చేయడం తెలుస్తోంది. సమస్యలను నేరుగా తెలుసు కోలేకపోతున్నాం.

నవ : మండలంలో ఎన్ని చౌకధర దుకాణాలు ఉన్నాయి..?

తహసీల్దార్ : మండలం మొత్తం 38 చౌకధర దుకాణాలు ఉన్నాయి. చౌకధర దుకాణాలు దూర ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది ఏర్పడుతున్నాయి. వారి కోసం సబ్ డిపో ఏర్పాటు కోసం కలెక్టర్‌కి అనుమతి కోరాం.

నవ : గత నెల క్రితం వర్షంతో ఇండ్లు కూలిపోయిన వారికి ఆర్థికసాయం అందిందా..?

తహసీల్దార్ : మక్తల్‌మండలంలో 14 మందికి ఆర్థికసాయం అందించాం.

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శిగా సుదర్శన్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా గార్లపాడు సుదర్శన్ ఎన్నిక పట్ల ఆదివారం పలువురు అభినందించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం తరఫున అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని , గద్వాల పట్టణ ఆర్యవైశ్యులకు సేవలు అందిస్తూ, పట్టణ ఆర్యవైశ్య సంఘం చేపట్టి అన్ని కార్యక్రమాలలో పాల్గొనాలని వాసవీ మాత ఆశీస్సులు మీపై ఎల్లవేళలా ఉండాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆలూరు బిలకంటి రాము ఆకాంక్షించారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ప్రస్తుత ముఖ్య మంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బీఆర్ఎస్‌వీ జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పల్లయ్య మాట్లా డుతూ తెలం గాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై నల్గొండ సభలో "మూసికి అడ్డొస్తే ముక్కలు చేస్తా, బుల్డోజర్లతో తొక్కిస్తామని, మూసిలో పారేస్తామంటూ" దుర్భాష లాడటం ముఖ్యమంత్రి స్థాయికి తగదన్నారు. మరోసారి కేసీఆర్‌పై దుర్భాష లాడితే నాలుక చీరెస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మాజీ అధ్యక్షులు వీరేష్, మండలం అధ్యక్షుడు మత్తాలి, ఉపాధ్యక్షుడు మైబు, రాజు, రంజిత్, రవితేజ, అనిల్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న సమగ్ర సర్వే

నవ తెలంగాణ - మరికల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న కుల గణన సమగ్ర సర్వే మరికల్ మండల, పట్ట ణంలో ప్రభు త్వ ఆదేశాల మేరకు.. ఆదివారం మరికల్ పట్టణ కులగణన సమగ్ర సర్వే జోరుగా కొనసా గుతుంది. మండల గ్రామ ప్రజలు అధికారులకు, ఆధార్‌కార్డు, పట్టాదారు పాసు బుక్, రేషన్ కార్డు నెంబర్, బ్యాంక్ అకౌంట్ ఉందా లేదా తెలియజేయాలని సమగ్ర సర్వే నిర్వహిస్తున్న అధికారులకు సహకరించాలని కోరారు. తహసీల్దార్ కార్యాల సిబ్బంది చరణ్ తేజ, విష్ణుకుమార్, రమేష్, మరికల్ మండలంలోని 17గ్రామాలలో ఎన్నో వా లెటర్స్, మరికల్ పంచాయతీ సిబ్బంది, ఎంపీడీవో కార్యాల సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయసిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, మహిళా సమైక్య, మండలంలోని గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

